
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త


# చెక్కులను అందించిన నారాయణ



**నెల్లూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త–వైద్యం** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ బాధితులకు అందజేశాడు. అనారోగ్యాలకు గురై చికిత్స పొందిన 17 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. నగరంలోని స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మహబూబ్ ఖాన్ పార్క్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి రూ.16,81525 మొత్తాన్ని 17 మంది బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం నిరుపేద అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తుందని అన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ కు ఘన స్వాగతం




**నెల్లూరు , ఏప్రిల్ 9 ప్రభాతవార్త విద్య** నెల్లూరు పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్ బుధవారం నగరం లోని స్థానిక గోమతి నగర్ లోని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయానికి విచేశారు. ఈ సందర్భగా జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ టి డ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో షెడ్యూల్ కులాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని,ఈ ఏడాదిగాను 51.81 కోట్లతో 1240 మందికి లబ్ధి చేకూరే విధంగా పలు యూనిట్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ లో ఉన్న లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా 20.46 కోట్ల సబ్సిడీ, 28.75 కోట్ల బ్యాంకు రుణాలు గాను 2.59 కోట్ల లబ్ధిదారుల వాటాగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈనెల 14న అంబేద్కర్ జయంతి నుండి మే 10లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మే 11వ తేదీ నుండి 20వ తేదీ వరకు లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని, 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాను బ్యాంకులకు ఎంపీడీవోలు పంపుతారని పేర్కొన్నారు.జూన్ 13 నుండి 20వ తేదీ వరకు ఎంపికైన లబ్ధిదారులకు పరిపాలనాపరమైన ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. జూన్ 21 నుండి ఆగస్టు 9 లోక యూనిట్లు గ్రౌండ్ చేయాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలోనాయకులు సుందరామి రెడ్డి, గునుకుల కిషోర్, పి చంద్రశేఖర్, సురేష్, జమీర్, సుధామాధవ్,రవి, కృష్ణా రెడ్డి, శ్రీకాంత్, శాంతికల, వర్షాచలం రాజేష్, పి పవన్, తల్లూరి వెంకట్, రాము, మనోజ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో మెగా పైప్ లైన్ ద్వారా ప్రజలకి ఉచిత మంచినీరు



**నెల్లూరు , ఏప్రిల్ 9 ప్రభాతవార్త విద్య** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో అతి త్వరలో మెగా పైపులైన్ ద్వారా ఉచితంగా ప్రజలందరికీ మంచినీరు అందించడం జరుగుతుందని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నగర పరిశీలకులు గునుకుల కిషోర్ తెలిపారు. బుధవారం నగరంలోని స్థానిక 49వ డివిజన్ మెట్ల రేవు రాగి చెట్టు సెంటర్ నందు పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు మేరకుఆయన అప్రాంతంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు రాగి చెట్టు సెంటర్ వద్ద గల అమ్మవారి గుడి కి డ్రైనేజీ నుంచి వచ్చే నీటి వల్ల ఇబ్బందిగా ఉందని,మున్సిపల్ ట్యాప్ నుంచి నలకలు మరియు దుర్గంతో కూడిన నీరు వస్తున్నాయని,దోమల బెడత ఎక్కువగా ఉందని,రాత్రి 9 పైన ఆకతాయిలు రాగి చెట్టు సెంటర్ వద్ద కూర్చొని తాగి అల్లర్లు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతూమెగా పైపులైన్ ద్వారా ప్రజలకు అందరికీ ఉచితంగా మంచినీరు అందించేందుకు,అండర్ డ్రైనేజ్ సిస్టం ద్వారా కాలువలు లేకుండా మరుగు నీరు పొయ్యే వ్యవస్థను సిద్ధం చేసిన మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ గారి ప్రయత్నాన్ని వైసిపి ప్రభుత్వం అటకెక్కించిందని దుయ్య బట్టారు.ఐదు ఆరు నెలలలో మెగా మెగా పైప్ లైన్ ద్వారా మంచినీటి సరఫరా అదే విధంగా అండర్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా నిర్మించి నెల్లూరు నగరాన్ని మోడల్ సిటీగా మార్చేందుకు అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందాన్నారు.మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ ప్రజల సమస్యలను గంటల వ్యవదిలోనే పరిష్కరించే విధంగా పనిచేయడం అభినదానీయమన్నారు.ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. మున్సిపల్ ట్యాప్ ద్వారా వచ్చే వాటర్ గురించి మున్సిపల్ అధికారులతో చర్చించి సమస్యని పరిషరించడం సంతోషంగా ఉందన్నారు.దోమల విషయమై మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఫాగింగ్ చేపట్టేలా చేస్తామని అలానే పోలీసు శాఖతో మాట్లాడి సిసి కెమెరాల ఏర్పాటు, గస్తీ ఏర్పాటు వంటివి అమలుచేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన 49వ డివిజన్ నాయకుడు హరి,జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, పట్టణ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, 42వ డివిజన్ నాయకులు షేక్ యాసిన్,అబీద్, వసీం స్థానికులు విజయలక్ష్మి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రీచ్‌లపై మైనింగ్ అధికారుల దాడులు



**కలువాయి ఏప్రిల్ 9 ప్రభాతవార్త** మండలంలో తెలుగురాయి పురంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న అనధికార రీచ్‌లపై మైనింగ్ శాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఇసుక తరలించేందుకు ఉన్న రెండు లారీలను బుధవారం సీజ్ చేసి ప్రోక్లైయిన్ తాళాలను స్వాధీన పరచుకున్నారు.దీనిపై ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారులు ఆర్ఐ స్వాతీ మాట్లాడుతు మైనింగ్ డిడి ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో మైనింగ్ టిఎలు వాణిశ్రీ, వెంకటేశ్వర్లు, కలువాయి పోలీసు సిబ్బంది ఉన్నారు.

## సంగమేశ్వరుని రధాన్ని పరిశీలించిన ఆర్అండ్‌బిఏఇ



**సంగం ఏప్రిల్ 9 ప్రభాతవార్త** సంగమేశ్వర స్వామి ఆలయంలో ఆర్అండ్‌బి ఏఇ అన్వేష్ పరిశీలించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా 12 వ తేది రథోత్సవం ఉండడంతో రథోత్సవం నిర్వాహకులకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్ అందజేశారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 52.675 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి 0, పెన్నా డెల్టాకు 30 , కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.789మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# నగర అభ్యున్నతే లక్ష్యం : వీఆర్ అభివృద్ధి పనులు వేగవంతం



**నెల్లూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త–వైద్యం** నగర సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. బుదవారం 44వ డివిజన్‌లోని పునరుద్దరించిన మహబూబ్ ఖాన్ పార్కును మంత్రి నారాయణ చిన్నారుల హర్షాతిరేకాల మధ్య ప్రారంభించారు. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల చిన్నారులు తోడు రాగా పార్కు అంతటా కలియతిరిగి చిన్నారుల ఆనందంలో మంత్రి భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో దాదాపు 100 పార్కులను అభివృద్ధి చేశామని అయితే ఆ తర్వాత ప్రభుత్వం వాటి కనీస నిర్వహణ చేపట్టకపోవడంతో ఆట వస్తువులు పాడైపోయి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయన్నారు. ప్రజల ఆహ్లాదం, ఆనందం కోసం గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. మొదటిగా మహబూబ్ ఖాన్ పార్కును ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. అదే విధంగా అభివృద్ధి చేసిన పార్కులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, పార్కుల సక్రమ నిర్వహనకు వాచ్‌మెన్‌ను సైతం నియమిస్తామన్నారు. ఈనెల 23 నుండి విద్యార్థులకు వేసవి సెలవులు వస్తున్నందున ఆ లోపుగా నగరంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే నగరంలోని అన్ని మున్సిపల్ పాఠశాలలను అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత తీవ్రంగా ఉండటం, అప్పులు సైతం దొరకని పరిస్థితుల్లో అనుభవమున్న నేత ఆధ్వర్యంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. నగర ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా పెండింగ్‌లో ఉన్న మంచినీటి వసతి సౌకర్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆరు నెలల లోపు ఖచ్చితంగా పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా ప్రజల సౌకర్యార్థం ఐదు వేలుగా ఉన్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్‌ను కేవలం ఒక రూపాయికే అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా పెద్ద డ్రైన్స్‌కు ఇరువైపులా గోడలు నిర్మించి స్లాబ్ వేసేందుకు 50 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ సుజల ప్రవంతి పథకం ద్వారా రెండు రూపాయలకే 20 లీటర్ల శుద్ధి చేసిన మంచినీటిని అందిచేందుకు చర్యలు చేపట్టామన్నారు.

**వీఆర్ అభివృద్ధి పనులు వేగవంతం :** నెల్లూరు నగరానికి తలమానికమైన వీఆర్ హైస్కూల్‌ను అభివృద్ధి చేసి ఉన్నత విద్యా ప్రమాణాలతో రాబోవు విద్యా సంవత్సరంలో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. తల్లిదండ్రులు లేని అనాధలు దినసరి కూలీ పని చేసే వారి పిల్లలు లాంటి నిరుపేదల శ్రేయస్సు కోసమే వీఆర్ స్కూల్‌ను తిరిగి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని 17 మంది లబ్దిదారులకు 16 లక్షల 81 వేల 525 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి నారాయణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సూర్యతేజ, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లుల సిద్ధం చెయండి

❖ ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి కలెక్టర్ అధికారులతో సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త** జిల్లాలో డ్వామా, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించి పెండింగ్ బిల్లుల వివరాలు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి కలెక్టర్ అధికారులతో సమావేశమయ్యారు. 2017 - 18, 2018 - 19 సంవత్సరాల కాలంలో డ్వామా ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధిహామీ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు ఇరిగేషన్ కాంక్రీటు పనులు, చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు, బిల్లుల అప్‌లోడ్‌లో సాంకేతిక సమస్యలు మొద్కలెన అంశాలపై కలెక్టర్, ఎమ్మెల్సీ అధికారులతో చర్చించారు. ఈ శాఖలకు సంబంధించి గతంలో చేపట్టిన పనులు, రివైజ్డ్ ఎస్టిమేట్లు, పెండింగ్ బిల్లుల పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 38 కోట్ల నీటితీరువా పన్నుల బకాయిలు వున్నాయని, సాగునీటి కాలువల పరిధిలోని నీటి సంఘాల అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ, ప్రాజెక్టు కమిటీ చైర్మన్లు రైతులకు అవగాహన కల్పించి పన్నులు చెల్లించేలా సహకరించాలని కోరారు. ఈ పన్నుల డబ్బును తిరిగి జిల్లాలోని సాగునీటి కాలువల అభివృద్ధి, మెయింటెనెన్స్ పనులకు వినియోగిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, సోమశిల ఎస్ఇ వెంకటరమణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, డ్వామా పీడీ గంగాభవాని, ఈఈలు నాగరాజు, మల్లికార్జున ఐ. శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, డిఇ కె. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వి.ఆర్. స్కూల్లో కార్పొరేట్ స్థాయి విద్య

### కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** పట్టణ పురపాలకశాఖ మంత్రి డాక్టర్. పి. నారాయణ ఆలోచనల మేరకు నగరంలోని వి.ఆర్. స్కూలును పునః ప్రారంభించి నిరుపేదలైన చిన్నారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్యా వసతులను కల్పించనున్నామని కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వి.ఆర్. తరగతి గదుల నిర్మాణం పనులు పూర్తికావస్తున్నాయని, ఇప్పటివరకు ఏడు తరగతి గదులను డిజిటల్ క్లాస్ రూములుగా సిద్ధం చేశామని తెలిపారు. నర్సరీ నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన తో పాటు అల్పాహారం, స్నాక్స్, భోజన వసతి, దుస్తులు, పుస్తకాలు అన్ని ఉచితంగా అందించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇంటి వద్ద నుంచి విద్యార్థులను ఉచిత బస్సు ద్వారా ద్వారా స్కూలుకు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అత్యంత నిరుపేదలుగా ఉన్న కుటుంబాల చిన్నారులు, అనాథలుగా ఉన్నవారు, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన వారు, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించి అడ్మిషన్లలో వారికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. విద్యతోనే ఉన్నతమైన భవిష్యత్తు అన్న ఆలోచనతో చేస్తున్న ప్రయత్నంలో ఈ విద్యా సంవత్సరంలో 840 మంది చిన్నారులకు అడ్మిషన్ కల్పించనున్నామని, వచ్చే ఏడాది నుంచి పదవ తరగతి విద్యాబోధన కూడా జరిగేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలియజేశారు.

## 42 బస్తాలు రేషన్ బియ్యం సీజ్...

### ఎండియు ఆపరేటర్ పై 6ఎ కేసు నమోదు....



**పొదలకూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** పొదలకూరు మండలంలోని సూరాయపాలెంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం రాత్రి దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సూరాయపాలెంలో ఇంటింటికి రేషన్ బియ్యం ఇచ్చు వాహనం ఆపరేటర్ (ఎండియు ఆపరేటర్ ) కోళ్లకాడి పెంచల ప్రసాద్ ఇంట్లో ప్లాస్టిక్ సంచుల్లో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేసి ఉన్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. కార్డుదారులకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయనే సమాచారం తో దాడులు జరిపారు. ఈ దాడుల్లో 42 ప్లాస్టిక్ సంచుల్లో 50 కేజీ ల చొప్పున 2100 కేజీల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి లీదిగే ఆపరేటర్ పై 6ఎ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ కే నరసింహారావు, విజిలెన్స్ తహసిల్దార్ జి ఎస్ కృష్ణ ప్రసాద్, ఎ ఈ ఈ బి వెంకటరెడ్డి, పొదలకూరు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ఇండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## రూ.50లక్షలు సొంత నిధులతో షాది మంజిల్

❖ రూ.4.8 కోట్లతో సుజల ప్రవంతి ❖ రూ.2లకే 20 లీటర్లు నీరు
❖ రూ.11.75 కోట్లతో చిన్న డ్రైన్ల పనులు ❖ రూ.17.7 కోట్లతో నగరంలో రోడ్ల పనులు



**నెల్లూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త–వైద్యం** రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి 54వ డివిజన్లో షాది మంజిల్ నిర్మాణానికి సొంత నిధులు రూ.50లక్షలు అందజేయస్తున్నట్లు నారాయణ ప్రకటించారు. బుధవారం నగరంలోని చింతారెడ్డిపాలెంలో ఉన్న మెడికల్ కళాశాల ప్రాంతంలోని మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులు, పార్టీ నేతలు, కార్యకర్తలతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నెల్లూరు సిటీలో మంచినీటి సరఫరాను గాలికొదిలేసిందని నారాయణ ఆరోపించారు. రూ.4.8 కోట్లతో ఎన్టీఆర్ సుజల ప్రవంతికి శ్రీకారం చుట్టామని తెలియజేశారు. సిటీలో 3 మదర్ ప్లాంట్లు , 60 డిస్పెన్సింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామని చెప్పారు. ఏప్రిల్ నెలాఖరుకి ఒక మదర్ ప్లాంట్, 13 డిస్పెన్సింగ్ యూనిట్లు రెడీ అవుతాయని మంత్రి తెలిపాడు. ఆగష్టు కల్లా మరో రెండు మదర్ ప్లాంట్స్, 47 డిస్పెన్సింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయన్నాడు. ప్రతి ఇంటికి రూ.2లకే 20 లీటర్ల మంచినీటి డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా అందిస్తామన్నారు. రూ.37 కోట్లు వెచ్చిస్తే నగరంలోని చిన్న డ్రైన్లన్నీ పూర్తవుతాయని ఆయన తెలిపారు. మూడ విడతలుగా డ్రైన్ల పనులు చేపడతామని నారాయణ వివరించారు. తొలి విడతలో 15 ఫైనాన్స్ కింద రూ.11.75 కోట్లతో చిన్న డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టామని కార్పొరేషన్ అధికారులను మంత్రి ఆదేశించాడు. నగరంలో 17.7 కోట్లతో రోడ్ల పనులను త్వరలో చేపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో రాజీ పడేదే లేదని మంత్రి వక్కాణించాడు. ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తామని నారాయణ వెల్లడించారు. ఎన్నికల హామీలన్నీ ఒక్కొక్కటిగా ఆయన నెరవేరుస్తామన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని మంత్రి నారాయణ నాయకులకు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేషన్ కమీషనర్ సూర్యతేజ, ఇంజనీరింగ్ అధికారులు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, మాజీ కార్పొరేటర్లు మామిడాల మధు, సుబ్బారావు పాల్గొన్నారు.

## మహిళలు చైతన్యవంతులైతే ఆ కుటుంబాలు ఆర్థికంగా వికసిస్తాయి : ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** కుటుంబంలోని మహిళలు చైతన్యవంతులైనపుడే ఆ కుటుంబాలు ఆర్థికంగా నిలబడతాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. కుటుంబాన్ని ఉన్నతస్థానంలో నిలబెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు కుట్టుమిషన్ ద్వారా ఇంట్లోనే ఉంటూ ఉపాధి పొందవచ్చునన్నారు. నెలకు 15వేల రూపాయల పైన సంపాదించుకోవచ్చునన్నారు. కావలి వస్త్రవ్యాపారానికి ప్రసిద్ధి చెందిందన్నారు. ఉపాధి నిత్యం లభిస్తూఉంటుందన్నారు. బట్టలు కుట్టడం కూడా ఒక కళే అన్నారు. దానిని చిన్నచూపు చూడవద్దన్నారు. 3 నెలలు శిక్షణ పూర్తిచేసుకున్న అనంతరం కుట్టుమిషన్‌ను పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, బిసి కార్పొరేషన్ ఈడి నిర్మలాదేవి, కోఆర్డినేటర్ ఎన్.పద్మ, ఎంఈఓ గోవిందయ్య, టిడిపి పట్టణ ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, పట్టణ మహిళా అద్యక్షురాలు అర్షియాబేగం, టిడిపి నాయకులు నాయుడు రాంప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**వింజమూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** వింజమూరు ఎర్రబల్లిపాలెంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహజంచారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు శ్రీ చెన్నకేశవస్వామి వారి ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయనకు మేళ తాళాలతో అపూర్వ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎదురేగి స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి కరుణాకటాక్షాలతో విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలయ ధర్మకర్త గణపం సుదర్శన్‌రెడ్డి, భక్తులు తదితరులు ఉన్నారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్తునికి యుటిఎఫ్ మండల శాఖ వితర ణ



**కోవూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని లేగుంటపాడు సిఆర్పి వెంకట రమణమ్మ తండ్రి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు బుధవారం కోవూరు మండల యూటీఎఫ్ శాఖ తమ వంతు సహకారంగా ఉపాధ్యాయ లవిరాళాలతో ఆ కుటుంబానికి 34 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల శాఖ ను ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా ఆమె తన వంతు,సహకారంగా 5000 రూపాయలను ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ చలపతి శర్మ జిల్లా కౌన్సిలర్ కే భారతి కోవూరు మండల శాఖ అధ్యక్షులు కేఎస్ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్లు సహాధ్యక్షులు పిసి సుబ్బారావు ఎం మురళి ఎం వి సుబ్రహ్మణ్యం సిహెచ్ శ్రీనివాసులు డి పుష్పలత సిఆర్పిలు ప్రసాద్ హరీష్ వనజ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు

## పంచాయతీ కార్యదర్శులకు ఫిజియోథెరపీ శిక్షణ



**కొడవలూరు, విడవలూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి ఎంపిడిఓ వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ శిక్షణ తరగతులు నిర్వహించారు. విధి నిర్వహణలో ఒత్తిడి తగ్గించడానికి ఆరోగ్య సమస్య రాకుండా ఉండేదానికి మరియు ఇతర ప్రయోజనాల కొరకు ఈ యొక్క ఫిజియోథెరపీ ఉపయోగపడుతుందని డాక్టర్ రమేష్, సంతోష్ కుమార్ తెలియజేశారు. ఫిజియోథెరపీ క్లాసులు సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు.

## బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



**చేజర్ల ఏఫ్రిల్ 9 ప్రభాతవార్త :** బాలింతలు గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డ జన్మించే వరకు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన చేజర్ల - 1 అంగన్వాడీ కేంద్రంలో బుధ వారం పౌష్టికాహార పక్షత్స వాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతు శిశు సంక్షేమశాఖ ఆద్వర్యంలో వెయ్యి రోజులు కార్యక్రమ ంలో భాగంగా బాలింతలు గర్భిణిలకు అవగాహన కల్పించారు. పిల్లలు పుట్టిన తరువాత జాగ్రత్తగా వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. అలాగే గర్భిణిగా ఉన్నప్పుడు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు.తల్లిపాలు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ వేణు మాధవి, ఏఎన్ఎం మహిళా పోలీస్ గర్భిణిలు బాలింతలు పాల్గోన్నారు.

## రాజకీయాల్లో తాను ఎవరికి భయపడే వ్యక్తిని కాదు..!



**కావలి, ఏప్రిల్09 ప్రభాతవార్త :** గత అసెంబ్లి ఎన్నికల్లో పోటీ చేయనందుకు తనపై ఎన్నో ఊహాగానాలు వచ్చాయని "రాజకీయాల్లో తాను ఎవరికి భయపడే వ్యక్తిని కాదని" టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తనదైనశైలిలో తెలిపారు. కావలి పట్టణ మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులో ఐ లవ్ కావలి ఐకాన్ సెంటర్‌లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు పెద్దఎత్తున పౌరసన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీద మాట్లాడారు. చంద్రబాబుకు మాట ఇచ్చానన్నారు. ఓపిక ఉన్నంతవరకు సైకిల్ తొక్కుతూ టిడిపితోనే ఉంటానని స్పష్టం చేశానన్నారు. తనకు ఈ రోజు పౌరసన్మానం చేసినా మంత్రులు అనగాని సత్యప్రసాద్, బిసి జనార్ధన్‌రెడ్డిలు పదవులు పొందినా చంద్రబాబు ఆదరణతోనే ఈ గౌరవం దక్కిందన్నారు. కావలి మున్సిపాలిటికి త్వరలో జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం బావుటా ఎగురవేయాలన్నారు. ఈ మున్సిపాలిటి పరిధిలో ఉన్న నలభై వార్డుల్లో కూటమిని గెలిపించే బాధ్యత కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిపై ఉందన్నారు. ఆనాడే ఈ పౌరసన్మానానికి అర్థం పట్టినట్లవుతుందన్నారు. నిజమైన పౌరసన్మానం ఆ రోజే అందుకున్నట్లవుతుందన్నారు. గతంలో కావలి మున్సిపాలిటీలో జరిగిన రాజకీయ పరిణామాలను గుర్తుచేశారు. అందుచేత ఈ సారి కావలి మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం బావుటా రెపరెపలాడాలన్నారు. నలభై వార్డుల్లో కూటమి అభ్యర్థులే కౌన్సిలర్లుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ కష్టాల్లో పార్టీకి అండగా ఉండి టిడిపిలో అందరి నేతలకు మార్గదర్శకుడుగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర నిలిచాడన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా పార్టీ మారకుండా, జెండా మార్చకుండా సూర్యచంద్రుల్లా పార్టీకి అండగా బీద ఉన్నారంటూ కొనియాడారు. మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనలో పరిశ్రమలు జగన్‌ను చూసి భయపడి పారిపోయాయని విమర్శించారు. కూటమి పాలనలో తండ్రి, కొడుకులైన చంద్రబాబు, లోకేష్‌లను చూసి పరిశ్రమలు రాష్ట్రానికి పరుగులు పెడుతున్నాయన్నారు. కావలి ప్రాంతానికి బిపిసిఎల్, ఇండోసోల్ కంపెనీలు రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఎక్కడ పార్టీకి ఇబ్బందులు ఉంటే అక్కడ బీద రవిచంద్ర వాలిపోయి పరిష్కరించడంలో ముందుంటారన్నారు. తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న వ్యక్తిగా బీదకు మంచి పేరుందన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ తనకు రాజకీయబిక్ష పెట్టింది తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడని తెలిపారు. అయితే, చంద్రబాబునాయుడు ఇంటిమెట్లు ఎక్కడానికి నాంది పలికిన మిత్రులు ఒకరు రెవిన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్, మరొకరు రోడ్లుభవనాలశాఖామంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, ఇంకొకరు బీద రవిచంద్ర అని తెలిపారు. ఈ కావలిలో సభ అంటూ జరిగితే వారిద్దరిని తీసుకురావాలి, అదికూడా రవిచంద్ర పదవిలో ఉన్నపుడే పౌరసన్మానం చేయాలని భావించానన్నారు. అప్పుడే ఈ కావలికి నిండుతనం, ఈ కావలికి ఆనందదాయకం, ఈ కావలి పులకిస్తుందని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. తన కోరిక తీరిందన్నారు. సెల్ఫీపాయింట్‌వద్ద తలపై జాతీయజెండా ఎగురుతున్న వేళ "ఐ లవ్ కావలి" అనే నినాదంతో ఇంతమంది మధ్య రవిచంద్రను మనం సత్కరించుకోవడం మన అదృష్టమన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని అవమానాలు వచ్చినా ఈ రోజుల్లో రాజకీయ అవసరాలకోసం ఏ గొడుగుకు ఆ గొడుగు ఎత్తేటటువంటి కాలంలో నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని కష్టాలు వచ్చినా మొక్కవోని ధైర్యంతో పెదాలమీద చిరునవ్వు, హృదయం నిండా ధైర్యాన్ని నింపుకుని 24 క్యారెట్ల బంగారం ఉన్న ఏకైక తెలుగుదేశం నేత నెల్లూరుజిల్లావాసిగా ఉన్నాడంటే అది ఒక్క బీద రవిచంద్రేనని హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. రాష్ట్రంలో 2024 సంవత్సరంలో తెలుగుదేశం గెలిచిందంటే దానికి ప్రధానమైనటువంటి వ్యక్తి కూడా బీద రవిచంద్రేనని తెలిపారు. అటువంటి వ్యక్తిని మనం సత్కరించడం అదృష్టమన్నారు. అందరూ పదవులకోసం ప్రాకులాడతారన్నారు. పదవి కోసమే నిలబడుతారన్నారు. అయితే, పదవికంటే కూడా పార్టీ ముఖ్యమని పార్టీకంటే నాయకుడే ముఖ్యమని నాయకుడు నిర్మించిన సిద్ధాంతం ముఖ్యమని బీద రవిచంద్ర భావించారన్నారు. ఆ సిద్ధాంతం కోసం పదవి కాదు పార్టీ కావాలని భుజస్కందాలపై మోసుకుని నిరంతరం రాష్ట్రం నలుమూలల తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంపార్టీని గెలిపించడం జరిగిందన్నారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశంపార్టీలో కష్టపడి పనిచేసి అభివృద్ధి పనులు చేసినవారికి డబ్బులు రాకపోతే వారి కష్టాలు అన్నింటిని భుజంమీద మూటగా మోసుకుని డబ్బులు ఇప్పించిన ఏకైక ధీరోదాత్తుడు బీద రవిచంద్ర అని కొనియాడారు. ఈ కావలి టికెట్ రవిచంద్రదని అయితే, కర్పూరంలాగ నాగు వెలుగునిచ్చి తాను కరిగిపోయి నాకు టిక్కెట్టు ఇచ్చినందుకు ఈ సందర్భంగా రవిచంద్రకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. బీద రవిచంద్ర ఏ తలంపుతో అయితే రాజకీయం చేస్తున్నాడో ఆయన తమ్ముడిగా ఒక లక్ష్మణుడిగా ఎప్పుడూ ఆయనకు తోడుగా ఉంటానని ఎమ్మెల్యే దగుమాటి అశేషజనవాహిని మధ్య మాటిచ్చారు. మా ఇద్దరి కృషి, మా ఇద్దరి కలయిక కావలి అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. అనంతరం సర్వమత ప్రార్థనలు నిర్వహించి బీద రవిచంద్రను ఆశీర్వదించారు. రవిచంద్రకు పెద్దఎత్తున పౌరసన్మానం చేశారు. వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, కావలి నియోజకవర్గంలోని ప్రజలు, అభిమానులు తరలివచ్చి పాల్గొన్నారు.

## ప్రతాప్‌రెడ్డిని కలిసిన స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు అశ్రిత్‌రెడ్డి



**కావలి, ఏప్రిల్09 ప్రభాతవార్త :** వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని నెల్లూరుజిల్లా స్టూడెంట్‌వింగ్ అధ్యక్షుడు అశ్రిత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. బుధవారం కావలిలోని మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిశారు. అశ్రిత్‌రెడ్డితోపాటు కావలి నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పామంజి శ్యామ్, విద్యార్థి విభాగం నాయకులు, తదితరులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డితో వారు సుదీర్ఘంగా చర్చించారు.

## భ్రూణ హత్యలను నివారించాలి కావలి ఆర్డీఓ వంశీకృష్ణ



**కావలి, ఏప్రిల్09 ప్రభాతవార్త :** సమాజంలో భ్రూణ హత్యలు నివారించి ఆడ, మగ శిశువుల మధ్య వివక్షతను విడనాడాలని కావలి రెవిన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణ తెలిపారు. కావలి ఆర్డీఓ ఛాంబర్‌లో బుధవారం సాయంత్రం లింగనిర్ధారణ నిషేధితచట్టం కావలి డివిజన్ సలహాకమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడారు. "బేటీ బచావో-బేటీ పడావో" ఆడపిల్లలను చదివిద్దాం, రక్షిద్దాం అని పిలుపునిచ్చారు. దీనికోసం సమాజంలోని అందరూ కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూడి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ బ్రిజిత, సిడిపిఓ పద్మజ, సౌజన్య, సలహామండలి సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, 2వ పట్టణ హెడ్‌కానిస్టేబుల్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం



**దగదర్తి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.సౌజన్య అన్నారు. దగదర్తి పీహెచ్‌సీలో పోషణ్ పక్వాడ్ ప్రారంభోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులు, బాలింతలకు పలు సూచనలు చేశారు. పోషకాహారంపై అవగాహన కల్పించారు. బిడ్డ భవిష్యత్‌కు మొదటి 1000 రోజులు చాలా కీలకమైన రోజులన్నారు. గర్భిణులు, బాలింతలు పోషక విలువలు కలిగిన పౌష్టికా హారం తీసుకోవాలని తెలిపారు. ప్లిలల్లో పోషకాహార లోపం నివారించడం, పిల్లలలో ఊబకాయాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పి.లక్ష్మీకాంతమ్మ, పి.హేమలత, యు.నాగమ్మ, ఎం.లక్ష్మీ ప్రసూన, పి.పొలుమతి, సిబ్బంది, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఎంఈఓ అభినందనలు



**ఉదయగిరి, ఏప్రిల్, 9 ,ప్రభాతవార్త :** ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ మస్తాన్ వలి బుధవారం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ఉదయగిరి, నార్త్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యాశాఖ అధికారి నవోదయ ప్రవేశ పరీక్ష నందు అర్హత సాధించిన విద్యార్ధినీ అభినందించారు. తదుపరి ఎస్సే 2 పరీక్షలను పరిశీలించి పరీక్షల అనంతరం విద్యార్థులకు ప్రతి రోజు లైబ్రరీ బుక్స్, ఫిక్టోరియల్ డిక్షనరీలు అందజేసి వారు పూర్తి అవగాహనతో ఏకాగ్రతతో చదివేటట్లు చూడాలని సూచించారు. 20వ తేదీ తరువాత ప్రతి రోజు ప్రతి పాఠశాల సిబ్బంది ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తూ తమ క్యాచ్‌మెంట్ పరిధిలోని 5 సంవత్సరాల నిండిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా తల్లిదండ్రులకు ప్రభుత్వం అందజేయచున్న సీవీ రామన్ విద్యార్థుల కిట్స్, తల్లికి వందనం, నాణ్యత గల మధ్యాహ్న భోజనం, హామీతో కూడిన నాణ్యమైన విద్య లాంటి పథకాలను తెలియజేయాలని వేసవి సెలవులలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రతి రోజు విద్యార్థులకు తెలియజేస్తూ చల్లని మంచినీటి సదుపాయం కల్పించాలని తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన



**ఉదయగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మండలపరిధిలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షురాలు అంకన కవిత బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన జబోజనం శుభ్రమైన వాతావరణంలో తయారు చేసి విద్యార్థులకు అందించాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి పప్పు నూనెలో వేయగలరని వంట నిర్వాహకులకు, ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్‌కు సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని యాజమాన్య కమిటీ తరపున పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాయబ్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

## బీజేపీ క్రియాశీలక సభ్యుల సమావేశం



**ఉదయగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** జనతా పార్టీ ఉదయగిరి నియోజకవర్గం క్రియాశీలక సభ్యుల సమావేశం స్థానిక గుడి ఆవరణలో బీజేపీ అధ్యక్షురాలు పి.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రాబోయే రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గంలో 8 మండలాల్లో సంపూర్ణ కమిటీ సాధించే విధంగా పార్టీని బలోపేతం చేసేందుకు సంకల్పించినాము ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు బెల్లంకొండ మాల్యాద్రి, ఇంకొక వక్త ముక్కు రాధాకృష్ణ గౌడ్ రాష్ట్ర బీజేపీ మోర్చా కోస్కులు ఇన్‌ఛార్జ్ మరో వర్గం మారెళ్ళ బ్రహ్మారెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శి ముగ్గురు వ్యక్షిత భారత్ కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలు అన్ని రాష్ట్రాలకు పార్టీని అధికారంలోకి ప్రతి కార్యకర్తలు బాధ్యత కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మండల ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, శ్రీహరి కార్తీక్, నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉదయగిరి భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు సీనియర్ నాయకులు బాలకృష్ణారెడ్డి, గడ్డం ప్రసాద్ మన్నేటి శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి, 8 మండల అధ్యక్షులు మండలాల అధ్యక్షులు రంగారావు, పులిచర్ల నారాయణరెడ్డి, వడ్డే శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని యువకుడి మృతి

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** నగరంలోని విజయమహల్ గేట్ దగ్గర గుర్తు తెలియని రైలు ఢీకొనడం వల్ల తీవ్ర గాయాలపాలై గుర్తుతెలియని యువకుడు మరణించాడు. మృతునికి సుమారు 35 ఏళ్ల వయసు ఉంటుందని, కుడి చేతిపై అమ్మ, ఓం అను పచ్చబొట్టులు ఉన్నాయని, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే ఎస్సై జి. మాలకొండయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పౌష్టికాహారం సర్వదా శ్రేయం



**ఆత్మకూరు,ఏప్రిల్9,ప్రభాతవార్త:** మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరు లందరికీ పౌష్టికాహారం అత్యంత ప్రయోజనకరమని రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి పులిమి శైలజ పేర్కొన్నారు.బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్ పల్లి-2 అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ పర్యవేక్షణలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆర్.సుప్రజ,ఎస్.కె. షకీల, కె.సుప్రజల ఆధ్వర్యంలో పోషణ్‌పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార పక్షోత్స వాల అవగాహనా సదస్సు ను నిర్వహించారు. ఈకార్యక్రమానికి అతిథులుగా పులిమి శైలజ ఐసిడిఎస్ సిడిపిఓ పి.సునీలత, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం మహిళలు, గర్భిణీలు, బాలింతలు , చిన్నారులు ఆరోగ్యవంతంగా ఉండాలన్న లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేస్తుండడంతోపాటు ఐసిడిఎస్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని ప్రతి తల్లికి పౌష్టికాహారం గురించి , తమ బిడ్డల పెరుగుదల గురించి అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలన్న లక్ష్యంగా పౌష్టికాహార పక్షోత్స వాలను నిర్వహిస్తున్నారని , ఈ సందర్భంగా 1000రోజుల ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. తల్లి గర్భంతో ఉన్నప్పుడు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చేలా చూడాలన్నారు. అదే విధంగా బిడ్డ పెరిగే సమయంలో వారి ఆరోగ్య స్థితి, వారి పెరుగుదల పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గృహ సందర్శనల ద్వారా పిల్లలకు వేయాల్సి న టీకాల గురించి తల్లులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు ఎస్.సుధాకర్, పార్వతమ్మ, ఆశవర్కర్లు, మహిళలు, గర్భవతులు, బాలింతలు, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన



**ఉదయగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని సున్నంవారిచింతల గ్రామంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ బయన్న యాదవ్ సీసీ రోడ్డు పనులను పూజ చేసి ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తూ నడవడానికి కూడా చాలా ఇబ్బంది ఉండే రోడ్డు ఈ రోజు ఎమ్మెల్యే చొరువతో సీసీ రోడ్డు మంజూరు చేపించి రోడ్డు వేయించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏదైనా అభివృద్ధి చేయాలన్నా తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేకి, మండల కన్వీనర్ బయన్నకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలా రమేష్, రవి, కొండయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాల ఆవరణంలో అగ్ని ప్రమాదం



**ఉదయగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి అగ్రికల్చర్ కళాశాల ప్రాంతంలో విలువైన చెట్లకు నిప్పు అంటుకోవడంతో గమనించిన కళాశాల సిబ్బంది విద్యార్థులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అనంతరం వారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

## తిరుమలపురం పంచాయతీలో సభ్యత్వం కార్డుల పంపిణీ



**ఉదయగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఉదయగిరి మండల పరిధిలోని తిరుమలాపురం పంచాయతీ 30వ బూత్ లో బుధ వారం సభ్యత్వ కార్డులు మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న ఆధ్వర్యంలో బూత్ ఇన్‌ఛార్జ్ వెంకటేశ్వర్లు సభ్యత్వ కార్డులు ఇంటి ఇంటికి తిరిగి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొజ్జా నరసింహులు, బాలకృష్ణ, పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఆధార్ క్యాంప్



**ముత్తుకూరు, ఏఫ్రిల్ 9, ప్రభాతవార్త :** అమాయక గిరిజనులకు ఆధార్ కార్డు లేకపోవడం వల్ల వారికి వచ్చే సంక్షేమ పథకాలకు దూరమై, అట్టడుగు స్థాయిలో ఉండిపోతున్నారని, ఇలా ఉండడానికి ప్రధాన కారణాలను సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియోజకవర్గం మొత్తం మీద క్షుణ్ణంగా పరిశీలిస్తే అమాయక గిరిజనులకు ఆధార్ కార్డు లేకపోవడం వల్ల సంక్షేమానికి దూరమైయ్యారని కృష్ణాపట్నం టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కృష్ణాపట్నం సచివాలయంలో గిరిజనుల ఆధార్ క్యాంపును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ప్రతి ఒక్కరికి ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఆధార్ కార్డులు ఉంటేనే రేషన్‌కు గానీ, పెన్షన్లకు అర్హులు అవుతారన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గిరిజనులపై ఉన్న మక్కువతో అర్హులైన గిరిజనులకు ఆధార్ కార్డు ఏర్పాటు చేసే విధంగా సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. పంచాయితీ డిపిఓ రావుల వెంకటేశ్వర్లు ఆధార్ నమోదుకు వచ్చిన గిరిజనులను దగ్గరుండి ఆధార్ తీపించారు. సాంకేతిక లోపాలు ఏమైనా వుంటే మా దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని శివకృష్ణ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మావిడాల శ్రీనివాసులు, పసుపులేటి గోవిందయ్య, పూర్ణి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వ్యాఖ్యలు గర్హనీయం

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఇటీవల అనంతపురం జిల్లా రామగిరి మండలంలో జరిగిన తన పర్యటనలో పోలీసులను ఉద్దేశించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు గర్హనీయమని, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం తరపున మాజీ సీఎం వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్ వై శ్రీహరి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ గౌస్ బాషాలు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసులను ఉద్దేశించి బట్టలు ఊడదీసి నిలబెడతానని పోలీసుల మనోభావాలు, ఆత్మస్థైర్యం దెబ్బతినేలా మాజీ సీఎం చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు రాజకీయాలకు, వర్గాలకు, రాగద్వేషాలకు అతీతంగా విధులు నిర్వహిస్తూ, రూల్ ఆఫ్ లను పారదర్శకంగా అమలు చేస్తున్నప్పటికీ మాజీ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు శోచనీయమన్నారు. మాజీ సీఎం బెదిరింపు వ్యాఖ్యలు గమనిస్తే ఆయనకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేనట్లు అర్థమవుతుందన్నారు. ఈ తరహా మనోభావాలు దెబ్బతిని వ్యాఖ్యలను ఇకనైనా మానుకోవాలని, ఇప్పటికే చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల పోలీసులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## బిచ్చగాడి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన అభయం



**కావలి, ఏప్రిల్09 ప్రభాతవార్త :** గుర్తుతెలియని బిచ్చగాడి మృతదేహానికి కావలి అభయం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా అంత్యక్రియలు చేసి అందరి మన్ననలను పొందారు. కావలి ఒకటవ పోలీసుస్టేషన్ సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు కావలి ఆర్టీసి బస్టాండ్ షిరిడి సాయిబాబ దేవస్థానంవద్ద బిచ్చగాడు మరణించినట్లు అభయం స్వచ్ఛంద సేవాసంస్థకు సమాచారమిచ్చారు. దీంతో అభయం స్వచ్ఛంద సేవాసంస్థ యిలింద్ర వెంకటేశ్వర్లు (ఇబిఎస్) కుమారుడు వంశీకృష్ణ, సేవకులు బాష, శ్రీను, వన్‌టౌన్ పోలీసులు గౌరవ మర్యాదలతో బిచ్చగాడికి అంత్యక్రియలు నిర్వహించారు. కావలి అభయం స్వచ్ఛంద సేవాసంస్థ చేస్తున్న నిరుపమాన సేవలను కావలి ప్రజలు కొనియాడారు.

## మన్మధరావుపేటలో పక్షోత్సవాలు



**విడవలూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మండలంలోని మన్మధరావు పేట గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లో ఏడవ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం సూపర్వైజర్ సుమిత్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా ఆకుకూరలు, పండ్లు, తృణధాన్యాలు తినాలి అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు. బాలింతలు కూడా పలు రకాల ఆకుకూరలు తప్పనిసరిగా తీసుకోవాలి తద్వారా తల్లి ఆరోగ్యంతో పాటు బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త ఎన్. ఆదిలక్ష్మి, ఆయా టి. పవిత్ర గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళు సమతుల్యమైన ఆహారాన్ని భుజించాలి



**కావలిరూరల్, ఏప్రిల్09 ప్రభాతవార్త :** సమాజంలో మహిళలు సమతుల్యమైన ఆహారాన్ని భుజించి ఆరోగ్యంగా జీవించాలని కావలి లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి తెలియచేశారు. కావలి పట్టణంలోని కచ్చేరిమిట్ట అంగన్‌వాడి కేంద్రాల సముదాయంలో గర్భవతులు, బాలింతలకు ఆరోగ్య పోషకాహారంపై బుధవారం అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎం.మాలకొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు వెయ్యిరోజులు మంచి సమతుల్యమైన ఆహారాన్ని విటమిన్స్, మినరల్స్, మాంసాహారాలు, పాలు, గుడ్లు తీసుకుని వ్యాధినిరోధకశక్తి పెంచుకుని తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఎదగాలని కోరారు. బాల్యవివాహాలు నిషేధచట్టం, వివాహ రిజిస్ట్రేషన్ చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది. ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ సుహాసిని మాట్లాడారు. అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే గర్భవతులు కేంద్రంలో ఇస్తున్న పోషకాహారాన్ని వారే భుజించి ఆరోగ్యంగా బిడ్డకు జన్మనివ్వాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కేంద్రాల కార్యకర్తలు శాంతి, ప్రసన్నకుమారి, విజయలక్ష్మి, మహిళాపోలీసు ఎన్.యశోద, మహిళలు, గర్భవతులు పాల్గొన్నారు.

## అళహరి రామకృష్ణను అభినందించిన పోలిశెట్టి

**కావలిరూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** కావలి కచ్చేరిమిట్ట నివాసులు ఆజాద్‌హింద్‌ఫౌజ్ సైనికులు స్వర్గీయ అళహరి రామయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు అళహరి రామకృష్ణ కావలి తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయమందు బుధవారం ఉచితంగా కుట్టుశిక్షణ నేర్చుకుంటున్న మహిళల్లో ఒకరైన జి.గీత అనే నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టుమిషన్‌ను బహుకరణ



చేయడం జరిగింది. అ నంతరం సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న వి ద్యార్థులకు కుట్టశిక్షణ నేర్చుకుంటున్న మహిళకు అన్న దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామనివాసులు పోలిశెట్టి శ్రీని వాసులు, రత్నమ్మ చారిటబుల్‌ట్రస్ట్ ఛైర్మన్ ఎంవియన్ ప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగ పట్నం సురేంద్రలు మాట్లాడారు. మహిళాసాధికారతకోసం పేద మహిళకు స్వయం ఉపాధినిమిత్తం కుట్టు మిషన్ వితరణ చేయడమే కాకుండా అన్నదానం చేయడం గొప్పవిషయమని తెలియచేశారు. అళహరి రామ కృష్ణను అభినందించడం జరిగింది. తండ్రి పేరుమీద ఇలాంటి సేవలు చేసినపుడే వారి ఆత్మకు శాంతి కలు గుతుందని తెలియచేశారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను మర్చిపోకూడదని తెలియచేశారు. అహళరి రామకృష్ణ కరోనా సమయంలో అనేక మందికి సంయుక్త సేవాసంస్థ ద్వారా సేవలు అందించారని తెలియచేశారు.

## ఉపాధ్యాయురాలు పద్మావతికి నోటీసు

**కావలిరూరల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** ఉపాధ్యాయురాలు ఎన్.పద్మావతి విధులకు హాజరుకాకుండా గత రెండురోజులుగా పాఠశాలను మూసివేసి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసినందున కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య బుధవారం సంజాయిషి నోటీసులను అందచేయడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి పట్టణంలో నాల్గవవార్డునందు గల ఎయిడెడ్ ప్రాథమికపాఠశాలకు రెండురోజులనుంచి సమయానికి పాఠశాలను తెరవడంలేదని ఉపాధ్యాయురాలు ఎన్.పద్మావతికి సంజాయిషి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలియచేశారు. విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపైన క్రమశిక్షణాచర్యలకు జిల్లా విద్యాశాఖ అధికారులకు సిఫారసు చేయడం జరి గిందని తెలియచేశారు.

## సింగపూర్ అగ్ని ప్రమాద బాధిత చిన్నారులు
## త్వరగా కోలుకోవాలి : జనసేన నాయకులు

**ఉలవపాడు, ఏప్రిల్ 9, ప్రభాత వార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిన్న కుమా రుడు మార్క్ శంకర్, తోటి చిన్నారులు త్వరగా కోలుకోవాలని కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కరరావు సూచనలు మేరకు ఉలవపాడు మండల కేంద్రంలోని శ్రీగంగా పార్వతీ



సమేత శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్థానిక జనసేన నాయకులు పూజలు నిర్వహించారు. ముందుగా శాస్త్రోక్తంగా స్వామివారికి పూజలు చేసి పవన్ కళ్యాణ్ గోత్ర నామంతో మార్క్ శంకర్ ఆరోగ్యం మెరుగు పడాలని నీలకంఠేశ్వరునికి పంచామృత అభిషేకం చేసి అష్టోత్తర శతనామ పూజ నిర్వహించారు. తదనంతరం మార్క్ శంకర్ మృత్యుంజయుడు వర్ధిల్లాలని ప్రత్యేక హోమం నిర్వహించారు. ఆద్యంతం భక్తి పూర్వకంగా అర్చకులు హేమంత్ శర్మ పూజలు నిర్వహించి జనసేన నాయకులకు కూడా దీవెనలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల జనసేన నాయకులు వక్కలగడ్డ మణికంఠ కుమార్ మాట్లాడుతూ నిన్న సింగపూర్ అగ్ని ప్రమాదంలో మా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ , తోటి చిన్నారులు చిక్కుకోవడం బాధాకరమని ఆ చిన్నారులు త్వరగా కోలుకోవాలని ఆ పరమేశ్వరుడు అనుగ్రహం మెండుగా ఉండాలని ఆశించారు. జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ తన సందేశాన్ని ఇస్తూ ప్రజా సంక్షేమమే తన ధ్యేయంగా ఇచ్చిన మాట ప్రకారం అడవితల్లి బాట కార్యక్రమంలో ఉన్న పవన్ కళ్యాణ్ తన బిడ్డకు ప్రమాదం జరిగిందని తెలిసినా ప్రజా కార్యక్రమాలు ముగించుకుని తన బాధిత చిన్నారి మార్క్ శంకర్ దగ్గరకు వెళ్ళడం జరిగింది. తను నమ్మిన కర్మ సిద్దాంతమే ఆయన బిడ్డను ప్రమాద ఘంటికలు నుంచి కాపాడింది అని మేం నమ్ముతున్నాం. ఈ దరిమిలా ఈ రోజు మేం లోక కళ్యాణం కోసం ఇలాంటి ఉత్తమ నాయకుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పరమేశ్వరుడు అనుగ్రహం మెండుగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం. పాల్గొన్న జనసేన నాయకులు చిలకా ప్రసాద్ లష్కర్ నాగేశ్వరరావు తూనుగుంట గుప్తా దన్యాసి శివ తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అవినీతి భాగోతం
## ఆధారాలతో బయటపెడతాం..!
### మహాజన సైన్యం అధ్యక్షులు చేవూరు సురేంద్ర హెచ్చరికలు

**కావలి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త** కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన అ నుచరులు సోషల్‌మీడియాలో చేస్తున్న అవాస్తవ ప్రచారాలకు స్వస్తి చెప్పాలని




లేనిపక్షంలో ఆ యన అవినీతి భాగోతాన్ని ఆధా రాలతోసహా బయటపెట్టి తగిన గుణపాఠం చెబుతామని మహాజనసైన్యం అధ్యక్షులు చేవూరు సురేంద్ర తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. పట్టణ రైల్వేరోడ్డులోని జర్నలిస్టుక్లబ్‌లో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సోషల్‌మీడియాలో వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సరికాదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేసిన అవినీతి భాగోతాలు పుంఖానుపుంఖాలుగా ఉన్నాయన్నారు. స్థలాలు లాక్కొని అక్రమంగా లేఅవుట్లువేయడం, యిసుక మాఫియా వంటి వ్యవహారాలు ప్రజలందరికి తెలుసునన్నారు. వాటిని ఆధారాలతోసహా బయటపెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏదైనా ఉంటే నేరుగా అడగాలేతప్ప ఇలాంటి అసత్యప్రచారాలు చేయడం సరికాదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నియో జకవర్గ అభివృద్ధికి అహర్ని శలు పాటుపడుతున్నారన్నారు. తుమ్మలపెంటరోడ్డు, కావలి, అల్లూరు, బోగోలు, దగదర్తి మండలాలలోని వివిధ రోడ్లను అభివృద్ధిపరిచి ప్రత్యేకతను చాటిచెప్పారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందుతుంటే అడ్డుకోవాలని చూడడం తల్లిపాలుతాగి రొమ్ముగుద్దినట్లేనని ఆయన అభివర్ణించారు. గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలుగా వచ్చి పదవి అనుభవించి వెళ్లిపోయారన్నారు. కావలి స్వంతప్రాంతంగా భావించి అభివృద్ధి చేయాలనే ధృఢ సంకల్పం ఎవరికి లేకపోయిందన్నారు. ఈ నేపధ్యంలో కావలి అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్న ఏకైక నాయకుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అని ఆయన కొనియాడారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ లంచాలకు, అవినీతికి తావులేకుండా ఎమ్మెల్యే దగుమాటి పాలనసాగిస్తున్నారని తెలిపారు. 2 దఫాలు ఎమ్మెల్యేగా పనిచేసిన రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన అనుచరులు ఇప్పుడు ఎమ్మెల్యే కృష్ణారెడ్డిపై, ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఇది మంచిపద్ధతి కాదని హెచ్చరించారు. “తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటినుండి కావలి అల్లకల్లోలంగా మారిందని, యిసుక, ల్యాండ్ మాఫి యాలు పెరిగిపోయాయని, రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఫేస్‌బు క్‌లలో పోస్టులు పెడుతూ ప్రజలను మభ్యపెట్టేప్రయత్నం చేయడం” అత్యంత దారుణమన్నారు. ఇది సిగ్గు చేటన్నారు. గతంలో రామిరెడ్డి ప్రతాప కుమార్‌రెడ్డి ఆయన పాలనలో యిసుకను ఎలా దోచుకున్నారో, జగ నన్న లేఅవుట్లో ఎలాంటి అక్రమాలు జరిగాయో తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. రైతులను బెదిరించి భూములు ఎలా లాక్కున్నారో కూడా తెలుసునని సురేంద్ర తెలిపారు. భయభ్రాంతులకు గురిచేసి చెన్నై, బెంగుళూరులలో ఉన్నవారిని కూడా ఫోన్లుచేసి ఇబ్బంది పెట్టింది ఎవరని ఆయన ప్రశ్నించారు. ప్రతాప్‌రెడ్డి చరిత్రంతా తమ దగ్గర ఉందన్నారు. కావలి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా దగుమాటి వెంకటకృష్ణారెడ్డి రావడం ప్రజల అదృష్టమని తెలిపారు. ఈ సమావేశంలో మహాజనసైన్యం నాయకులు కత్తి లక్ష్మణ్, చేవూరు జగత్, జీవన్‌రామ్, చేవూరి మద న్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఓఎమ్మార్ షీట్‌పై టాలెంట్ టెస్ట్

**వలేటివారిపాలెం ఏప్రిల్ 9,ప్రభాతవార్త** బడేవారిపాలెం స్పెషల్ స్కూలులో 11న గురుకుల పాఠ శాలల ప్రవేశం కోరు విద్యార్థులకు ఓఎమ్మార్ షీట్‌పై అవగాహననిమిత్తం టాలెంట్‌పరీక్ష నిర్వహిస్తు న్నారు. పలు ప్రభుత్వ గురుకుల పాఠశాల యాజమాన్యాలు ఈ ఏడాది 6వతరగతిలో ప్రవేశనిమిత్తం ఓమ్మార్ షీట్ ద్వారా పోటీ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ నెలలో జరిగే ఈ పరీక్షలో పరీక్షరాయడంపై విద్యా ర్థులకు అవగాహన నిమిత్తం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. బడేవారిపాలెం స్పెషల్ స్కూలు హెడ్మాష్టర్ వలేటి మాలకొండయ్య ఆధ్వర్యంలో 11న మధ్యాహ్నం 2గం॥ఆ స్కూలులో నిర్వహిస్తున్నారు. ఏపీసాంఘిక సంక్షేమశాఖ గురుకు లాల సంస్థ, ప్రభుత్వ గురుకులాల సంస్థ, మహాత్మాజ్యోతి రావుపూలే గురుకులసంస్థ తదితర సంస్థలు ఈ నెలలో పోటీపరీక్ష నిర్వహిస్తున్నారు. అయితే ఈ పోటీపరీక్ష ఓఎమ్మార్ షీట్ లో రాయాల్సి ఉంది. దీనిపై అవగాహన నిమిత్తం తాము డివిజన్ స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తు న్నట్లు మాలకొండయ్య తెలిపారు. ఆసక్తి అర్హత గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆయన సూచించారు.

## ఈకెవైసికి ఈ నెల 30 చివరి గడువు

**బిట్రగుంట ఏప్రిల్ 9ప్రభాతవార్త** ప్రభుత్వపథకాలుకు కొలమానం అయిన రేషన్ కార్డు లో ఈకెవైసి ప్రతివొక్కరు చేయించుకోవాలని మండలతహసీల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు ఐదుసంవత్సరాలు లోపు 80 సంవత్సరాలపైబడినవారికి మినహాయింపు ఉందన్నారు. ప్రతివొక్కరు ఈనెల 30వ తేది లోగా ఆయా రేషన్ దుకాణం లోని ఈపాస్ మిషన్ లోను, గ్రామ వార్డ్ సచివాలయం లోను ఈకెవైసి చేయించుకోవాలని సూచించారు.

## ఆకుకూరలు తింటే ఆరోగ్యానికి మంచిది : సూపర్వైజర్ నిర్మల

**కొడవలూరు, విడవలూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మండలంలోని గుండాలమ్మ పాలెం అంగన్వాడి కేంద్రంలో పౌష్టికా హార పక్షోత్సవం కార్యక్రమం సూపర్వైజర్ ఎస్ నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహార పక్షోత్సవా కార్యక్రమాలు 22 తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. గర్భం



దాల్చినప్పటి నుండి వెయ్యి రోజులు సంరక్షణగా ఉండడమే కాకుండా అంగన్వాడి నుండి పౌష్టికా హారాన్ని గర్భవతులకు అందించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా బిడ్డకు ముర్రిపాలు ఎంతో శ్రేష్టకరమని తద్వార బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతలు పండ్లు, ఆకుకూరలు, తృణధాన్యాలు తప్పనిసరిగా తీసు కోవాలని సూచించారు. అంగన్వాడి కార్యకర్తలు హైమావతి, సంపూర్ణ, మమత, రావణి, రేణుక, ఆయాలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## గర్భవతులు పౌష్టిక ఆహారం తప్పనిసరి: సూపర్వైజర్ రమణి

**విడవలూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మండలం ఊటుకూరు పంచాయతీ మెయిన్ సెంటర్లో ఉన్న అంగ న్వాడి కేంద్రంలో 7వ పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమం సూపర్వైజర్ రమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల 22 వరకు పౌష్టికాహార కార్యక్రమాలు జరుగుతాయి. గర్భందాల్చినప్పటి నుండి వెయ్యి రోజులు సంరక్షణగా ఉండడమే కాకుండా



అంగన్వాడి నుండి పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తినాలి అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు. బిడ్డకు ముర్రిపాలు ఎంతో శ్రేష్టకరమని అవగాహన కల్పించారు. అంగన్వాడి కార్యకర్తలు ఎన్. సాహిత్య, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరి కార్యదర్శులు

**కొడవలూరు విడవలూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మండలంలోని రామన్నపాలెం గ్రామ పంచాయతీలో ప్రత్యేక ఆధార్ కార్డు కేంద్రం ఐటిడి ఏ ద్వారా స్థానిక ఎంపీడీవో వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలోఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు డి. సురే ష్, జి. రమేష్, కె శీనయ్యలు మాట్లా డుతూ ఆధార్ కార్డు లేని, తప్పిదాలు ఉన్న గిరిజను లకు ప్రత్యేక ఆధార్ కేంద్రంలో నమోదు చేసుకోవచ్చని



తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వి.సుబ్రహ్మణ్యం, డి ఏ లు ఏ.ప్రవీణ్, శివయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ సునీల్, మహిళ సంరక్షకరాలు జి.ప్రభావతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గౌరీ, అగ్రికల్చర్ అసిస్టెంట్ నిహారిక, ఐ టి డి ఏ సిబ్బంది సుధాకర్, ఆధార్ కిడ్స్ కంప్యూటర్ ఇన్చార్జులు ఎస్ కే. రియాజ్, అశోక్, వినయ్‌లు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తప్పనిసరి

**కోవూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రం పరిధిలోని బాలింతలు, గర్భవతులు తప్పనిసరిగా బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలా తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు సెక్టార్ పరిధిలోని వేగూరు, వసంతపురం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం 7వ పౌష్టికాహార పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ అంగన్వడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట పాట



లతో కూడిన విద్యను అభ్యసిస్తున్నామని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పెళ్లీడు వయస్సు వచ్చిన తర్వాతనే బలికకు వివాహం చేయాలే తప్ప బాల్య వివాహాలు చేయడం వలన వారి ఆరోగ్య పరిస్థితి క్షీణించే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు బాల్య వివాహాలపై అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె. రాజ్యలక్ష్మి, ఎస్‌వీ రమణమ్మ, కె. వసంత, స్వరూప, కె. ఆశా, గర్భవతులు, బాలింతలు ఉన్నారు.

## ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలి

**కోవూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** పదవ తరగతి తర్వాత ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని కరస్పాండెంట్ నందకిషోర్, అన్నారు. కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యాలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీని



నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ఆశయాలను అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. గత 25 సంవత్సరాలుగా పదవ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధిస్తూ ఒక పాఠశాలగా గుర్తింపు వచ్చిందని, ఇందుకు కారణమైన ఉపాధ్యాయులువిద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. పదవ తరగతి తర్వాత ప్రతి ఒక్కరూ తాము ఏ దిశగా పయనిస్తే తమ లక్ష్యాలు చేరుకోవచ్చో అనే దానిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ఫలానా అవ్వు అని చెప్పకుండా విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా తల్లిదండ్రులు కూడా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు చేపట్టిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి, డైరెక్టర్ అనిత, ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నదిలో దూకి మహిళ ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మానసిక ఆరోగ్యం సరిగా లేని ఓ మహిళ పెన్నా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం స్థానిక కన్నా బ్యారేజ్ సమీపంలో చోటుచేసుకుంది. సంతపేట పోలీసులు తెలిపిన సమాచారం మేరకు నగరంలోని నాలుగో మైలు ప్రాంతానికి చెందిన సల్మా (38), అఫ్జల్ దంపతులు. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొంతకాలంగా సల్మా మానసిక పరిస్థితి సరిగా లేదు. ఈ క్రమంలో రంగనాయకులపేటలో ఉన్న తన పుట్టింటికి సల్మా బుధవారం వచ్చింది. అక్కడ ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ నుంచి బయటికి వచ్చిన సల్మా సమీపంలో బ్యారేజ్ వద్ద నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలాన్ని చేరుతున్న సంతపేట పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## ఎన్నడు లేని విధంగా ధాన్యం కొనుగోలు
## ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు



**విడవలూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ధాన్యం పండించిన రైతులకు ధాన్యం అమ్మకాలపై కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రాష్ట్ర, జిల్లా అధికార దృష్టికి సమస్యను తెలియపరచి గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని విడవలూరు రైతులు పేర్కొన్నారు. మండల కేంద్రం మండల రైతు మాతూరు శ్రీనివాసులు రెడ్డి నివాసంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందుకూరుపేట 2 వేల 500, బుచ్చిరెడ్డిపాలెం 4,375, విడవలూరు 11 వేల 244, కొడవలూరు 8,591, కోవూరు 5వేల 874 టన్నులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిందని వెల్లడించారు. రైతులు ధాన్యం కొనుగోలు విషయం పత్రికల్లో ప్రచురించడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి సంబంధిత అధికారులతో చర్చించి రైతన్నలను ఎన్నడూ లేని విధంగా ఆదుకున్నారని తెలియపరిచారు. గత ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు విషయంలో రైతన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు కోవూరు నియోజకవర్గంలో మొట్టమొదటి మహిళ ఎమ్మెల్యేగా రావడం రైతన్నలను ఆదుకోవడం సంతోషకరమైన విషయమని కొనియాడారు. ఎమ్మెల్యేకు రైతన్నలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, గుణపాటి వరదారెడ్డి, మడపర్తి చంద్రమోహన్, చరణ్ పాల్గొన్నారు.

## నోటిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కోవూరు, ఏప్రిల్ 9 ప్రభాత వార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఓరల్ హెల్త్ డే మాసోత్సవాలను పురస్కరించు కుని బుధ వారం సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ వైద్యాధికారుల ఆధ్వ ర్యంలో ప్రపంచ ఓరల్ హెల్త్ డే కార్యక్రమాన్ని




ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతి ప్రభ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా పొగాకు, పాన్, వంటి వాటి జోలికి పోకుండా ఉండాలన్నారు. వీటి వలన వివిధ రకాల నోటి క్యాన్సర్‌లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ దంత వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. నోటి ఆరోగ్యమే దేహ ఆరోగ్య మని, దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీహెచ్‌సీ వైద్యాధి కారులు, ఆరోగ్య సిబ్బంది, హెడ్ నర్సు, తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంపై తప్పక అవగాహన పెంచుకోవాలి

**కోవూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకో వాలని సీడీపీవో జ్యోతిఅన్నారు. కోవూరు లోని సత్రంవీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం



లో బుధవారం పోషణ్ పక్వాడ కార్యక్ర మంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. మాట్లాడుతూ గర్భవతులకు, పౌష్టికాహార లోపం ఉంటే కాన్పులు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంతో పాటు ఆకుకూరలు, పాలు, గుడ్లు సమపాళ్లలో తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్త, బిందు, ఏఎన్ఎం గాయత్రి, ఉన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే



**కోవూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో బుధవారం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని కరస్పాండెంట్ , డైరెక్టర్ చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ డే పట్టాను కూడా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడా పాల్గొని తమ చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని వీక్షించి సంతోషం వ్యక్తం చేశారు. కరస్పాండెంట్ వై. నందకిషోర్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన చిన్నారుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను తమపాఠశాలలో క్రమం తప్పకుండా నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. డైరెక్టర్ వై. అనిత, ప్రధానోపాధ్యాయులు కోటయ్య, బాలు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## శవంతో గిరిజనుల నిరసన
## - అధికారుల చొరవతో పరిష్కారం



**కోవూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** మానవుని ఆకరి మజిలి అయిన స్మశానం సక్రమంగా లేకపోవడంతో గిరిజనుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. గతంలో కాలువ గట్ల మీద శవాలను విధి లేని పరిస్థితుల్లో పూడ్చుకునేవారు. ఈ నేపథ్యంలో కాలువకు లైనింగ్ ఏర్పాటు



చేయడంతో ఆ ప్రాంతంలో కావాల్సిన స్థలం ఏర్పాటైంది. ఈ మేరకు ఆ స్థలంలో మృతదేహాన్ని పూడ్చేందుకు గిరిజనులు చొరవ తీసుకోగా.. ఆ ప్రాంతంలో ఉన్న రైతులు, లేఅవుట్‌లోని ప్రజలు పెద్ద ఎత్తున ఆ ప్రాంతానికి చేరుకుని మృతదేహాలను ఆ ప్రాంతంలో పూడ్చవద్దంటూ నిరసనలు వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి కోవూరు పంచాయతీ పరిధిలోని నందలగుంట గిరిజన కాలనీలో బుధవారం చోటు చేసుకుంది. ఈ కాలనీకి చెందిన ఏ. పెంచలయ్య(72) బుధవారం మృతిచెందాడు. ఈ మేరకు యథావిధిగా ఆ ఖాళీ ప్రాంతంలో మృతదేహాన్ని పూడ్చేందుకు గిరిజనులు రాగా.. అప్పటికే ఆ ప్రాంతానికి చేరుకున్న రైతులు, కాలనీవాసులు శవాన్ని ఆ ప్రాంతంలో పూడ్చవద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్‌గౌడ్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని ఈ ప్రాంతంలో మృతదేహాన్ని ప్రస్తుతం పూడ్చేందుకు వీలు లేదని, ఈ స్థలం కోసం కోవూరు తహసీల్దార్ ద్వారా జిల్లా కలెక్టర్‌కు తగు సమాచారం వెళ్లిందని, కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత మాత్రమే ఇక్కడ ఏ కార్యక్రమాలు అయినా చేసుకోవచ్చని ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ నాజర్ గిరిజనులకు ఎంత నచ్చజెప్పినా వారు విన్న దాఖలాలు లేవు. దీంతో వారు ఆ ప్రాంతంలోనే మృతదేహాన్ని పెట్టుకుని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అక్కడే నిరసన వ్యక్తం చేశారు.

**సమయస్ఫూర్తితో వ్యవహరించిన అధికారులు** ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా హుటాహుటిన బుధవారం ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన యానాది సంఘం రాష్ట్ర నాయకుడు కేసీ పెంచలయ్య, ఆ ప్రాంత గిరిజనులతో.. సీఐ, ఎస్సై, వివిధ పార్టీ నాయకులతో చర్చలు జరిపినా వారు ససేమీరా అన్నారు. ఈ ప్రాంతంలో స్మశానం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్‌కు తగు సమాచారం వెళ్లిందని, అక్కడి నుంచి లిఖిత పూర్వకంగా వచ్చిన తర్వాతే ఈ ప్రాంతంలో యథావిధిగా కార్యక్రమాలు చేసుకోవచ్చని, అప్పటివరకు ఎటువంటి కార్యక్రమాలు చేయకూడదని అధికారులు గిరిజనులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఎట్టకేలకు గిరిజనులు అధికారులు ఇచ్చిన సూచనలతో మృతదేహాన్ని అక్కడి నుంచి కోవూరు స్మశాన వాటికకు వాహనంలో తరలించేలా తగు ఏర్పాట్లు చేసుకున్నారు. మొత్తం మీద సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడంతో ఇటు పోలీసులు, అటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఇంతా మల్లారెడ్డి, అశోక్‌కుమార్, శ్రీధర్, అనూప్‌రెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్, బాల రవి, సురేష్, నాగరాజు, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

**సీపీఐ నాయకులను తరుముకున్న కాలనీవాసులు** గిరిజనులను మభ్యపెట్టి వారి దగ్గర మెప్పు పొందాలనే ఉద్దేశంతో జిల్లా నుంచి వచ్చిన పలువురు సీపీఐ నాయకులు ఆ మృతదేహం ప్రాంతంలో ఓవర్ యాక్షన్ చేయడంతో లేఅవుట్‌కు చెందిన కాలనీ వాసులు కొంతమంది నాయకులను తరుముకున్నారు. దీంతో ఆ ప్రాంతం నుంచి నెల్లూరు నుంచి వచ్చిన పలువురు సీపీఐ నాయకులు చల్లగా జారుకున్నారు. ఈ పరిస్థితి ఆ ప్రాంతంలో ఒక్కసారిగా సంచలనం కలిగించింది.

## అమెరికా మైగో కన్సల్టింగ్ సీఈఓను కలసిన విసిఆర్



**కొడవలూరు విడవలూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో అమెరికా మైగో కన్సల్టింగ్ సీఈఓ మారం రెడ్డి శేషరెడ్డిని వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి, నెల్లూరు మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చం అందజేశారు. అనంతరం నాయుడుపాలెం గ్రామంలో వెలసియున్న కోదండ రామస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాణిక్యరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి



**కోవూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం ఆమె



ఆకస్మికంగా తనిఖీలుచేపట్టారు ఆమె మాట్లాడుతూ ప్రతి మండల పరిషత్ కార్యాల యంలో 55 రిజిస్టర్లు తప్పకఉం డాలన్నారు. అదేవిధంగా ప్రతిమండలంలో ఆ మండలానికి సంబం ధించిన మ్యాప్, పాఠశాలల మ్యాప్ తప్పనిసరిగా ఏర్పాటు చేసి ఉండా లన్నారు. ప్రతి మండల పరిషత్ కార్యాలయాన్ని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకునేలా సం బంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. అదేవిధంగా రికార్డు రూమ్ కూడా పక్కాగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఉద్యోగి వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. కోవూరు మండల పరిషత్ కార్యాలయాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌లో పరిశుభ్రంగా ఉంచుకోవడం పట్ల ఎంపీడీవో, కార్యాలయ పర్య వేక్షకులను ప్రత్యేకంగా అభినం దించారు. ఇదే స్ఫూర్తి నిరంతరం ఉండేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి నెలా మూడవ శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలో ఏర్పాటు చేసిన మ్యాప్‌ను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో శ్రీహరిరెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, తదితరులు ఉన్నారు.

## హనుమంతుడి వాహనంపైన కోదండరాముడు



**బుచ్చి ఏప్రిల్ 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కోదండ రాముని బ్రహ్మోత్స వాలలో భాగంగా బుధవారం కోదండ రా ముడు హనుమంతుడి వాహనంపైన భక్తులకు దర్శన మిచ్చా రు.భక్తులు స్వామి వారిని దర్శించుకొని పరవశించారు.స్వామి వారిని గజమాలలతో అలంకరించారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దోడ్ల మురళీకృష్ణారెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించా రు.బ్రహ్మోత్స వాలకు జిల్లా నలుమూల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. బెజవాడ నరేష్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం

**వింజమూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** వింజమూరు ఎర్రబల్లిపాలెంలో వెలసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్స వా లలో భాగంగా రెండవ రోజు ధ్వజా రోహణ కార్యక్రమాన్ని వైభ వంగా నిర్వ హించారు. రాతికోట తిరుమలయ్య సుజాత దంపతులు వారి కుటుంబ స భ్యులు ఉభయ కర్తలుగా కార్యక్రమాన్ని జరిపించారు. యాగ్నిక స్వామి సునీల్ స్వామీజి ఆలయ అర్చకులు రంగనాథ ఆచార్యుల ఆధ్వర్యంలో ముందుగా ధ్వజస్తంభాన్ని శుద్ధి చేశారు. ధ్వజస్తంభాన్ని అలంకరించి గరుడ చిత్రాన్ని సమాయత్తం చేశారు. అంటే స్వామివారి బ్రహ్మోత్స వ కార్యక్ర మాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానించేందుకు గురుత్మంతుని పంపుతున్నట్లుగా ఆ గరుడని జెండాను ధ్వజస్తంభంపైకి పంపారు అంటే దేవతలు అందరికి ఆహ్వానం అందించి ఆయన స్వామివారి కార్యక్రమాలకు హాజరవుతారని నమ్మకం ప్రజారోహణ సమయంలో గరుత్మంతునికి ఏర్పాటు చేసే గరుడ ముద్దలను నైవేద్యంగా సమర్పించి ఆ నైవేద్యాన్ని సంతానంలేని మహిళలకు ప్రసాదంగా పంపిచిపెడతారు. ఆ ప్రసా దాన్ని స్వీకరించిన మహిళలు సంతానవంతులై స్వామి వారి కృపకు పాత్రులు అవుతారని భక్తుల విశ్వాసం ఈ బ్రహ్మోత్స వాలు జరిగే కాలమంతా ఎలాంటి విఘ్నాలు లేకుండా సజావుగా జరిగేందుకు దేవతలందరూ బ్రహ్మోత్స వాలను పరిశీలిస్తుంటారని నమ్మకం. భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి ధ్వజారోహరణ కార్య క్రమాన్ని భక్తి ప్రపత్తులతో కనులారా దర్శించి సంతానం లేని మహిళలు గరుడ ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త గణపం సుదర్శన్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతల కుటుంబ సభ్యులు రాతికోట కళ్యాణ్ సతీమణి హేమలత, ఆలయ కమిటీ సభ్యులు భక్త బృందం గ్రామ ప్రముఖులు ఉన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వేమిరెడ్డి




**కలువాయి ఏప్రిల్ 9 ప్రభాతవార్త** మండలంలోని తోపుగుంట గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి బుధవారం ప్రారంభిం చారు.అనంతరం అధికారులు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టాభిరా మిరెడ్డి మాట్లాడుతు జిల్లాలో వెయ్యి ఎకరాలలో జొన్నల సాగు చేయగా దాదాపు 15 వందల టన్నులు వరకు దిగుబడి రానున్నట్లు ఆయన తెలిపారు.రైతులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం జొన్నలు కొనుగోలు చేసుందని ఒక కిలోకి 33 రూపాయాలు 71 పైసలు అదే విధంగా క్యుంటాకి 3వేల 3 వందల 71 రూపాయి గిట్టుబాటు ధరను ప్రభుత్వమే కల్పించడం జరిగిందని అన్నారు.గింజలు కొనుగోలు చేసిన 48 గంటలలోనే రైతులు ఖాతలో నగదు జమ చేయడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో సివిల్ సప్లయ్ అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్ లక్ష్మీనారాయణ,ఏఒ ప్రతాప్, టిడిపి మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లునాయుడు,పెంచలకోన ట్రస్టుబోర్డు మాజీ సభ్యులు చల్లారఘ రామిరెడ్డి, నాయకులు, జగదల్‌నాయుడు,చంద్రమౌళి,హరిబాబునాయుడు, జనసేన మండలాద్యక్షులు పెరమకొండ మనోహర్ , కలువాయి నీటి సంఘంఅద్యక్షులు చల్లా విజయ్ బాస్కర్‌రెడ్డి,రైతులు, పాల్గోన్నారు.

## ఉపాధీ కూలీలందరికి పనులు కల్పించాలి: ఎపిఒ



**సీతారామపురం ఏప్రిల్ 9 ప్రభాతవార్త** మండలంలో ఉపాధీ కూలీ లందరికి పను లు కల్పించాలని ఎపిఒ శ్యామలాదేవి పే ర్కొన్నారు. ప్రతి బుదవారం సాధరణంగా నిర్వహిస్తున్న ఉపాధీహామి సమావేశంలో సిబ్బందితో ఆమె మాట్లాడారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ హామి పధకంలో భాగంగా చేపడుతున్న పనులలలో ఉపాధీ కూలీల సంఖ్య పెంచేలా క్షేత్రస్దాయి సిబ్బం ది గ్రామాలలోని కూలీలకు అవగాహన కల్పించాలని వేసవి దృష్ట్యా ఉపాధీ పనులను ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అదే విధంగా వేసవి దృష్ట్యానీడ,త్రాగునీరు,ప్రధమచికిత్స పరికరాలను అందుబాటులో ఉంచు కోవాలని ప్రతి కూలీకి గరిష్టంగా వేతం అందేలా చేయాలని అన్నారు.ప్రతి ఉపాధీ కూలీకి పనులు ను కల్పిం చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు.పంద్రంగి గ్రామంలో నేర్మించిన మిని గోకులాన్ని ఆమె సందర్శించారు. టిఎలు మురళీ,రంగనాద్,కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గోన్నారు.

## బుచ్చిరెడ్డిపాళెం మాజీ సర్పంచ్ కుమారుడు మృతి

### బ్రహ్మోత్సవాలపై ప్రజలలో వివిధ రకాల చర్చ

**బుచ్చి ఏప్రిల్ 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మాజీ సర్పంచ్ దివంగత దొడ్ల అన్నారెడ్డి కుమారుడు దొడ్ల రామనర్సా రెడ్డి అనారోగ్యంతో నెల్లూరులోని ఒ వైద్యశాలలో మృతి చెందాడు, గత సంవత్స రం ఆయన సతీమణి బ్రహ్మోత్స వాల సమయంలో మృతి చెందింది. అలాగే ఈ సంవత్స రం బ్రహ్మోత్స వాలలో దొడ్ల రామనర్సా రెడ్డి మృతి చెందారు. గత సంవత్సరం అంటు కావడంతో దొడ్ల మురళీకృష్ణారెడ్డి తప్పుకొని బెజవాడ నరేష్‌చంద్రారెడ్డి బ్రహ్మోత్స వాలు నిర్వహణా బాద్యత తీసుకున్నారు.ఈ సంవత్స రం కూడా దొడ్ల మురళీకృష్ణారెడ్డికి మరోసారి అంటు వచ్చింది.ఈ సంవత్స రం బ్రహ్మోత్స వాలు ఎవ్వరు నిర్వహిస్తురు అని పలువురు చర్చించుకుంటున్నారు.అయితే అర్చకులు మాత్రం దొడ్ల మురళీకృష్ణారెడ్డి కంకణం కట్టేసు కున్నాడు పాటిన లేదని అంటున్నారు. ఏదిఏమైనా అంటే కదా ! అని పలువురు ఆసక్తికరంగా చర్చించు కుంటున్నారు. వేల మంది వచ్చే బ్రహ్మోత్స వాలు కదా జాగ్రత్త వహిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఎంఎంపిపికిట్స్ అందించిన డీఎంహెచ్ఓ



**నెల్లూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త – వైద్యం** నగర నియోజకవర్గ పరిధిలోని మూలపేట, కోటమిట్ట పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వంగల సుజాత, జిల్లా మలేరియా అధికారి ఇ. హుస్సే నమ్మల ఆధ్వర్యంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంఎండీపీ కిట్స్ బుధ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ ద్వారా వ్యాపిస్తుందని ఈ వ్యాధి నివారణకు దోమలు కుట్టకుండా పుట్టకుండా ప్రజలు చూసుకోవాలని, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ఎంఎండీపీ కిట్లను ఉపయోగించి శరీరంలో వ్యాధి సోకిన ప్రాంతాలను శుభ్రం చేసుకొని జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం జిల్లా మలేరియా అధికారిణి వారు మాట్లాడుతూ ఈ వ్యాధి సోకిన వారు సరైన చికిత్స తీసుకుంటే వ్యాధి ఉధృతం కాకుండా తగ్గుతుందని అందుకొరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఫైలేరియా యూనిట్‌ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని , ప్రతి మూడు నెలలకు 12 రోజులు చొప్పున ఒక సంవత్స రంలో నాలుగు పర్యాయాలు చికిత్స తీసుకోవాని తెలిజేశారు. ఈ వ్యాధి నివారణకు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ఇంటి ముందు మురుగు కాలువలలో మడ్డి ఆయిల్ స్ప్రే చేయాలని తెలియజేశారు. అనంతరం సహాయ మలేరియా అధికారి నాగారుజనరావు మాట్లాడుతూ ప్రభుత్వం వారు అందజేసిన ఈఎంఎండీపీ కిట్లను ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ఉపయోగించుకొని వ్యాధి తేదీ 9-4-2025న నెల్లూరు పట్టణంలోని కోటమిట్ట పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత జిల్లా మలేరియా అధికారిణి ఇ.హుస్సే నమ్మ ఆధ్వర్యంలో ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంఎండీపీ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి క్యూలెక్స్ దోమ ద్వారా వ్యాపిస్తుందని ఈ వ్యాధి నివారణకు దోమలు కుట్టకుండా పుట్టకుండా ప్రజలు చూసుకోవాలని, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ఎంఎండీపీ కిట్లను ఉపయోగించి జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం జిల్లా మలేరియా అధికారిణి మాట్లాడుతూ ఈవ్యాధి సోకిన వారు సరైన చికిత్స తీసుకుంటే వ్యాధి ఉధృతం కాకుండా తగ్గుతుందని అందుకొరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఫైలేరియా యూనిట్‌ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకు 12 రోజులు చొప్పున ఒక సంవత్స రంలో నాలుగు పర్యాయాలు చికిత్స తీసుకోవాలని తెలియజేశారు. ఈవ్యాధి నివారణకు ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ఇంటి ముందు మురుగు కాలువలలో మడ్డి ఆయిల్ స్ప్రే చేయాలని తెలియజేశారు. సబ్ యూనిట్ ఆఫీసర్లు ఏఎంఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. తీవ్రతను తగ్గించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్లు ఎంఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాజనగర్‌లో వీధిలైట్లు ఏర్పాటు



**బుచ్చి ఏప్రిల్ 9 ప్రభాతవార్త** బుచ్చిరెడిపాళెం పట్టణంలోని ఖాజనగర్‌లో అనేక చోట్ల వీధిలైట్లు లేకపోవడంతో స్దానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. దీంతో స్దానిక టిడిపినాయకులు సుభాని సమస్యను ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, వైస్ ఛైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్ దృష్టికి తీసుకొని వెళ్ళడంతో స్పందించిన వారు వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో వీధిలైట్లు వేశారు.ఈ సందర్భంగా సుభాని, ప్రజలు వారికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు.

=====================

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రతాప్‌రెడ్డి కుటుంబం



**కావలి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** తిరుమలలోని కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని వైసిపికావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. బుధవారం తిరుమలలో స్వామివారిని దర్శించుకున్నారు.

## సీసీ రోడ్లను పరిశీలించిన మాజీ సొసైటీ ఛైర్మన్ జూపల్లి



**వింజమూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో వింజమూ రు బీసీ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ సొసైటీ ఛైర్మన్ జూపల్లి రాజారావు పరిశీ లించారు. వింజమూరు పంచాయతీ పరిధిలోని అభివృద్దిలో వెనుకబడిన బీసీకాలనీ మౌలిక వసతులు కల్పన కు ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినంద నీయమని ఆ ప్రాంత వాసులు పేర్కొన్నారు. భవిష్యత్తులో అన్ని ప్రాంతాలలో అవసరమైన చోట రహదారి సౌకర్యాలు కల్పించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నట్లు జూపల్లి తెలిపారు.

## మెప్మా సంఘాల వారికీ శుభ పరిణామం



**నెల్లూరు సిటీ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** మెప్మా ప్రాజెక్టు ద్వారా చేపడుతున్న అనేక కార్యక్రమాలు విజయవంతంగా నడుస్తున్నాయని అందులో భాగంగా ప్రపంచం రికార్డులు పొందాలని, అ లాగే గిన్నిస్ రికార్డులు సాధించింద న్నారు. మెప్మా ఎన్నో వినూత్న కార్యక్ర మాలను ప్రజలకు చేరువ చేస్తుందని తద్వారా ప్రతి కుటుంబంలో ఒకరిని తయారు చేయుటకు ప్రతి పొదుపు సంఘం సభ్యుల యొక్క డేటాను ఇప్పటికే సేకరించిందని, వారి యొక్క డేటాను ఆధారంగా ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసి వారికి పెద్ద ఎత్తున రుణ సౌకర్యం కల్పించి వారి యొక్క జీవనోపాధి మెరుగుపరుచుటకు తృప్తి క్యాంటీన్లు స్మార్ట్ బజార్లు రాపిడు వంటి కా ర్యక్రమాలను ముందుకు తెచ్చి మహిళలకు అండదండలు చేకూర్చే ఆర్పీల పాత్ర ఘనమని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ రాధమ్మ తెలియజేశారు. బుధవారం లేబర్ డిపార్ట్మెంటు లో జరిగిన సమావేశంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాస్ పాల్గొని ఈ శ్రమ రిజిస్ట్రేషన్ గురించి వివరించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు జరుగుతున్న సిఎస్సి సెంటర్ డి పి ఎమ్ సురేష్ సి ఎస్ సి సెంటర్ నిర్వహించడం గురించి సూచనలు సలహాలు ఇచ్చారు, మెప్మాలో నిర్వహిస్తున్న అన్ని కార్యక్ర మాలపై విధానము పొదుపు సంఘాలు యొక్క లావాదేవీలు, ఆడిట్ నిర్వహించుటకు రంగం సిద్ధం చేయు టకు అవసరమైన శిక్షణను అందించడం జరిగింది అదేవిధంగా వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయ బడినని స్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్ర లో భాగంగా ఈ వెస్ట గురించి ఎస్ హెచ్ జీ/ ఎస్ ఎల్ ఎఫ్ మీటింగ్ లలో అజెండా పెట్టి చేర్చించాలన్నారు, సి ఒ సీఎంఎమ్ సహకరించాలని ప్రతి ఎస్హె జి అజెండా పెట్టి చర్చించాలని ఐబి, విఅంకయ్య తెలియజేశారు. అదేవిధంగా జీవనోపాదుల యొక్క మెరుగుదలకు చేపట్ట వలసిన అంశాలపై ఎల్ హెచ్ సుధాకర్ వివరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో సీ ఎంఎమ్ కవిత జారిన, టీ ఈ కాంతయ్య, సి ఒలు ఆర్‌పిలు, టీయల్ఎఫ్ అధ్యక్షులు లక్ష్మి, మాధవి, శాంతి పాల్గొన్నారు.

## మనుబోలు సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**మనుబోలు ఏప్రిల్ 9 ప్రభాతవార్త** స్దానిక బద్దివోలు క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న సంగమేశ్వర ఆలయం మూడు సెలయేర్లు అయినటువంటి పంబలేరు, కల్లేరు,కండలేరు మూడు కలిసేచోట పరుశరామునిచే ప్రతిష్టంచబడింది. ఈ ఆలయానికి తూర్పు ద్వారా ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకొని దక్షణం ద్వారా వెలుపలకు వస్తే సకల పాపాలు తొలగి శని విమోచనం కలుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం,సంగమేశ్వరుడి బ్రహ్మోత్స వాలు బుధవారం నుండి ప్రారంభం అయ్యాయి.ఈ సందర్భంగా అర్చకులు ఫణేంద్ర శర్మ మాట్లాడుతు ఏటా ఏప్రిల్ 9 వ తేది పెళ్లి పెద్ద శూలప్ప గుడి సంఘానికి బయలు దేరుతాడని తెలిపారు. బ్రహ్మోత్స వాలు తిలకించేందుకు రాష్ట్ర నలుమూల ల నుండి భక్తులు వస్తారని చెప్పారు. 13 వ తేది జరిగే కార్యక్రమంలో శివపార్వతులను తేరులో అలంకరించి సుమారు 5 కిలోమీటర్లు జాతీయ రహదారి గుండా సంఘానికి వెళ్ళి 14 వ తేది జరిగే శివపార్వతుల కళ్యానాన్ని తిలకించి మరల రోజు రాత్రి తిరగి మనుబోలకు తీసుకొని రావడం ఇక్కడ ప్రసిద్ది అని అర్చకులు తెలిపారు.

## రెగ్యులర్ ఖాతాగా మార్పు చేయుటకు ప్రత్యేక కార్యాచరణ

### - జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రావు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో గల అన్ని గ్రామాలలో గల రెవెన్యూ రికార్డులు (అడంగల్) నందు నోషనల్ ఖా తాగా నమోదు అయినటువంటి, వివాదాలు లేని పట్టా భూములను రెగ్యు లర్ ఖాతాగా మార్పు చేయుటకు ప్రత్యేక కార్యాచరణ 16.04.2025 వరకు చేపట్టడం జరుగుచున్నది, కావున పట్టాదారులు ఎవరైనా తమ భూములకు నోషనల్ ఖాతా నమోదు అయినట్లైతే వారు తగు రికార్డులతో సంబంధించిన తహశీల్దారు/ రెవెన్యూ డివిజినల్‌కి సమర్పించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరడమైనది.

## సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళం



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** ఆర్మీలో హవాల్దార్‌గా పనిచేసిన వియస్ కృష్ణమూర్తి సీత కుమారుడు శ్రీనివాస శాస్త్రి జ్ఞాపకార్థం సైనిక సంక్షేమంకోసం సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళంగా 2,50,000 రూపాయల విలువ గల చెక్కును జిల్లా సైనిక్ బోర్డు ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్‌కు మంగళవారం వారి ఛాంబర్‌లో కలసి అందజేశారు. ఇందులో దాత వి. సీతతో పాటు జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి. హరికృష్ణ ఉన్నారు.

## ప్రవీణ్ ఆగడాల పై అనుచిత వ్యాఖ్యలు తగదు




**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** డాక్టర్ ప్రవీణ్ ఆగడాల మృతి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని బుధవారం క్రైస్తవ సంఘాల ఐక్య వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డాక్టర్ ప్రవీణ్ ఆగడాల మృతి అనుమానాస్పదంగా ఉందని ఇలాంటి సమయంలో అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఇలా చేయడం క్రైస్తవ సమాజాన్ని కించపర మే అని వారు తెలిపారు. పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఆనంద్‌కు వినతి పత్రం సమర్పించారు.

## శానిటేషన్ పై వారాంతపు సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.సూర్యతేజ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగాశానిటేషన్ సిబ్బందితో బుధ వారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు శానిటేషన్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశం లో నెల్లూరు నగరం లో వారంలోపు పారిశుద్ధం లో మార్పు కనపడాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. నగరంలోని అన్నీ డివిజన్లలో శానిటేషన్ కార్యదర్శులు సిబ్బంది సమిష్టిగా ప్రణాళిక ప్రకారం డివిజన్ల లోని కాలువలలో మురుగు నీరు సక్రమంగా పారుదల జరిగేటట్టు, అలాగే రోడ్ల పై బ్రషింగ్, బ్లాక్ స్పాట్స్, ఇంటింటి చెత్త సేకరణ, ఫాగింగ్ మరియు చౌక్ పాయింట్స్ వద్ద పూర్తిస్థాయిలో శానిటేషన్ కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్యదర్శులు మేస్త్రీలు బాధ్యత వహించాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని సమస్యలను సంబంధిత అధికారికి తెలియచేయవలసినదిగా సూచించారు. ప్రతి వర్కర్‌కు టైం టు టైం విధి నిర్వహణ షెడ్యూల్ను నిర్ణయించి షెడ్యూల్ ప్రకారము శానిటేషన్ కార్యక్రమాలు విధిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం మరియు అనుమతులు లేకుండా హాజరుకాని సిబ్బందిని తొలగించి వారి స్థానంలో కొత్తవారిని తీసుకుంటామని సిబ్బందిని ఉద్దేశించి హెచ్చరించారు. డివిజన్లో శానిటేషన్ పనులు సక్రమంగా పూర్తిస్థాయిలో జరుగుటకు గాను కావలసిన పరికరముల వివరములను అందజేయవలసినదిగా సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ వై ఓ నందన్, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, శానిటరీ సూపర్వైజర్లు , ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు , మేస్త్రీలు , సిబ్బంది పాల్గొన్నారు

## నేడు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సమావేశం



**నెల్లూరు,ఎప్రిల్ 9 ప్రభాతవార్త విద్య** జిల్లాలో అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సమా వేశం నేడు ఉదయం 10:30 గంటలకు నగరంలోని స్థానిక దర్గామిట్ట డి.కె. బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిం చనున్నామని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐఒ) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. కళాశాలల యూడైస్ ప్లస్ డేటా ను పూర్తి చేయడం, మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా కళాశాలల్లో ఈగల్ క్లబ్బులు ఏర్పాటు, 2025 26 విద్యా సంవత్స రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ లో ప్రవేశ పెడుతున్న వివిధ సంస్కర ణలపై అవగాహన కల్పించడం, అడ్మిషన్ అకడమిక్ షెడ్యూళ్ళ ను అమలు పరచడం వంటి అంశాలపై సమావేశంలో చర్చిం చడం జరుగుతుందన్నారు. అందరు ప్రిన్సిపాళ్ళు తగిన సమాచారంతో ఈ సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

## పీజీఆర్ఎస్ పరిష్కారంపై సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ



**కోవూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోగానీ, తహసీల్దార్ కార్యాలయంలోగానీ వచ్చే వివిధ ఫిర్యాదులపై ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని వాటిని సకాలంలో పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని పీజీ ఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ , జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని ఇటీవల వచ్చిన పీజీఆర్ఎస్ పిటీషన్‌ను సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించారు. ఈ మేరకు ఆ అర్జీదారునితో జెడ్పీ సీఈవో ప్రత్యేకంగా చర్చించారు.ఈ ఈవోపీఆర్డీ శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,సిబ్బంది ఉన్నారు.

## ఈ శ్రమ్ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలి అసిస్టెంట్ లేబర్ కమిషనర్



**కోవూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త.** అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు ఈ శ్రమ పోర్టల్ ను కార్మిక శాఖ ప్రవేశపెట్టిన ఉచిత నమోదు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గౌస్ భాష తెలిపారు, కోవూరు మండలంలోని వివిధ కంపెనీలు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులతో ఆయన బుధవారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో చేరే ప్రతి కార్మికునికి 12 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు ముఖ్యంగా ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు వివిధ సంక్షేమ పథకాలు వారికి అందుతాయన్నారు ఇందులో నమోదు చేసుకున్న ప్రతి కార్మికునికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద ప్రమాదం జరిగి మరణించిన అంగవైకల్యం చెందిన రెండు లక్షల వరకు ప్రమాద బీమా వారికి అందుతుందన్నారు ముఖ్యంగా ఈ పథకంలో చేరేందుకు 16 నుంచి 50 సంవత్సరాల వారు అర్హులన్నారు ఈ శ్రం పోర్టల్ లో దీని నమోదు చేసేందుకు ఈకేవైసీ కలిగిన ఆధార్ ఆధార అనుసంధానమైన మొబైల్ ఫోన్ నెంబర్ బ్యాంక్ ఖాతా తప్పనిసరిగా ఉండాలన్నారు . ఈ నమోదు కార్యక్రమాన్ని అన్ని సచివాలయాల్లో గాని పోస్ట్ ఆఫీస్ లో గాని నమోదు చేసుకోవొచ్చు అన్నారు నమోదు చేసుకున్న వెంటనే వారికి 12 అంకెల గుర్తింపుగల యూనివర్సల్ ఐడిఫికేషన్ నెంబర్ వస్తుందన్నారు ఈ నమోదుకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు

## సింహవాహనంపైసంగమేశ్వరుడు



**సంగం ఏప్రిల్ 9 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలో జరుగుతున్న శ్రీకామాక్షిదేవి సమేత సంగమేశ్వరుని బ్రహ్మోత్స వాలలో భాగంగా సంగమేశ్వరస్వామి వారు సింహవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు గ్రామోత్స వంలో స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ గునుపూడి గిరి,కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.